www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -104 శనివారం 22 జూన్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545



## జైల్లోనే కవిత

**కవిత జ్యుడీషియల్ కస్టడీని మరోసారి పొడిగించిన న్యాయస్థానం**

**కవితను వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచిన సీబీఐ**

**ఆమె కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు**

**నాలుగు నెలలుగా జైల్లోనే కవిత**

**జూన్ 21(ప్రజావినికిడి:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై, తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం మరోసారి పొడిగించింది. కవిత కస్టడీని జులై 7వ తేదీ వరకు పొడిగించింది. ఈరోజు కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో సీబీఐ ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచింది. దీంతో కోర్టు ఆమె కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మద్యం పాలసీ కేసులో కవితను మార్చిలో ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత సీబీఐ కూడా ఆమెను అదుపులోకి తీసుకుంది. నాటి నుంచి... నాలుగు నెలలుగా ఆమె తీహార్ జైల్లోనే ఉంటున్నారు.

# ఏకకాలంలో రుణ మాఫీ



**రుణమాఫీ, రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన**

**రాహుల్ గాంధీ రుణమాఫీపై మాట ఇచ్చారని గుర్తు చేసిన ముఖ్యమంత్రి**

**కటాఫ్ తేదీ డిసెంబర్ 12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023గా వెల్లడి**

**రైతుభరోసా విధివిధానాలకు మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసినట్లు చెప్పిన సీఎం**

**హైదరాబాద్, జూన్ 21(ప్రజావినికిడి:** వ్యవసాయం అంటే దండగ కాదు పండగ చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని.. అందుకోసం రైతుకు పంట రుణమాఫీ చేసేందుకు తమ మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టుగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం (జూన్ 21న) మంత్రివర్గ సమావేశం అనంతరం.. సీఎం రేవంత్ రెడ్డి మీడియోతో మాట్లాడారు
బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో మొదటిసారి రూ.16 వేల కోట్లు, 2018లో రెండో సారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. అయితే అప్పటి సర్కార్ 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా



నిర్ణయించిందని తెలిపిన రేవంత్ రెడ్డి.. తన ప్రభుత్వం 2018 డిసెంబర్ 12 నుంచి మొదలు పెట్టి 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని రైతులు తీసుకున్న రూ.2లక్షల మేర రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

### రైతు భరోసాకు మరింత సమయం..

ఇదిలా ఉంటే.. రైతు భరోసా పథకం అమలుపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా పథకంపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. జులై 15లోపు ఉపసంఘం నివేదిక ఇస్తుందని.. ఆ రిపోర్ట్ ఆధారంగానే రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. కేవలం కేబినెట్? భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోకుండా.. అసెంబ్లీలో చర్చించి.. అందరి దగ్గరి నుంచి ప్రతిపాదనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయానికి వస్తామని వివరించారు.

### ఏకకాలంలో రుణమాఫీ..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన రైతు డిక్లరేషన్‌కు అనుగుణంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాగా, ఈ రుణమాఫీతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 47 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని.. తాము నిర్ణయించుకున్న తుది గడువు (ఆగస్టు 15వ తేదీ)లోపు రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ లో కి పోచారం

- బీఆర్ఎస్ కు షాకిచ్చిన పోచారం..
- ఇంటిముందు నేతల ఆందోళన
- రైతుల కష్టాలు తీరాలనే కాంగ్రెస్ లో
- చేరుతున్నట్లు పోచారం ప్రకటన
- తమ నేతలను భయపెట్టి లొంగదీసుకునే
- ప్రయత్నం చేస్తున్నారన్న హరీశ్ రావు



**హైదరాబాద్, జూన్ 21(ప్రజావినికిడి:** బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి షాకిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. శుక్రవారం పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వచ్చిన రేవంత్ రెడ్డి.. పోచారంను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని మన్నించి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు పోచారం ప్రకటించారు. అనంతరం రేవంత్ రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని సీఎం చెప్పారు. రైతుల సంక్షేమానికి పోచారం ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు కూడా పార్టీ మారారు.రైతుల సంక్షేమం కోసమే పార్టీ మారానని, రాజకీయంగా తానేమీ ఆశించట్లేదని పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గత ఆరు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రైతుల సంక్షేమం కోసం నిజాయతీగా పాటుపడుతోందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా అన్నదాతను ఆదుకునే విషయంలో వెనుకడుగు వేయలేదని ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ నుంచే మొదలైందని ఆయన గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర ప్రగతి, రైతుల ప్రగతి కోసం పనిచేస్తానని వివరించారు.

# బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకూ లబ్ధి

**బొగ్గు గనుల వేలం... సింగరేణి ఉద్యోగులకు కిషన్ రెడ్డి హామీ**

**బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకూ లబ్ధి ఉంటుందని వెల్లడి**





**హైదరాబాద్, జూన్ 21(ప్రజావినికిడి:** బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల విమర్శల నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. శుక్రవారం బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లబ్ధి చేకూరుతుందన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని వేలం చేపట్టినట్లు తెలిపారు.ఆదాయం కోసమే బొగ్గు గనులను వేలం వేయడం లేదని వివరణ ఇచ్చారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి లాభం పొందేలా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. త్వరలో ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడుతామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కోరిన అంశాలపై చర్చిస్తామన్నారు.

# రేవంత్ వర్సెస్ కేటీఆర్



?2ల





**రేవంత్ గారూ... కేటీఆర్ గారూ... ఎక్స్ వేదికగా సీఎం వర్సెస్ బీఆర్ఎస్ నేత**

**బొగ్గు గనుల వేలంపై 2021 నాటి రేవంత్ రెడ్డి ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ కేటీఆర్ ప్రశ్న**

**నాడు వేలాన్ని వ్యతిరేకించి ఈరోజు ఎందుకు పాల్గొన్నారని ప్రశ్న**

**బొగ్గు గురించే కాదు... ప్రజల హక్కుల గురించి కూడా పోరాడుతామని రేవంత్ రెడ్డి కౌంటర్**

# నిత్యజీవితంలో ప్రజలందరూ యోగాసనాలు అలవర్చుకోవాలి...

## రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి నాయకురాలు పద్మా రెడ్డి..







ప్రజావినికిడి,(నాగోల్):
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నాగోల్ డివిజన్ జైపూరి కాలనీ లోని బ్లైండ్స్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో యోగ సాధనలో పద్మ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మ రెడ్డి మాట్లాడుతూ... యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యం అని అన్నారు.యోగా అనేది మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన అమూల్యమైన బహుమతి.యోగా అనేది మనస్సు మరియు శరీరం, ఆలోచన మరియు చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుంది..మన ఆరోగ్యానికి మరియు మన శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానం.యోగా అంటే వ్యాయామం మాత్రమే కాదు.. మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడానికి ఇది ఒక మార్గం." అని పద్మ రెడ్డి" అన్నారు.ప్రతి ఒక్కరు యోగ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ యోగా దినోత్సవం సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అందరికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సంగం శివశంకర్ జి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త విద్యాసాగర్,స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్సు కింద పడుకుని యువకుడు చేసిన స్టంట్‌పై.. సజ్జనార్ సీరియస్




**హైదరాబాద్, జూన్ 21ప్రజావినికిడి :**
హైదరాబాద్ ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడుకొని ఓ యువకుడు చేసిన వీడియోపై తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సీరియస్ అయ్యారు.ఓ యువకుడు ఆర్టీసీ బస్సు కింద పడుకుని స్టంట్ చేసినట్లుగా ఓ వీడియో సోషల్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వీడియోను బాగా గమనిస్తే.. అది ఫేక్ అని తెలిసిపోతుంది.ఎవరో గ్రీన్ మ్యాట్‌లో వీడియో చిత్రీకరించి,దాన్ని బస్సు కింద పడుకున్నట్లుగా ఎడిట్ చేశారు.ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. తాజాగా,ఈ వీడియోపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు.ఈ వీడియో పూర్తిగా ఫేక్ అని సజ్జనార్ తెలిపారు. సోషల్ మీడియాలో పాపులర్ అయ్యేందుకు ఇలాంటి వీడియోలను ఎడిట్ చేసి వదులుతున్నారని తెలిపారు.ఇలాంటి వెకిలిచేష్టలతో ఆర్టీసీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని హితవుపలికారు. లైక్‌లు,కామెంట్ల కోసం చేసే ఈ తరహా అనాలోచిత పనులను ఇతరులు అనుకరించే ప్రమాదం పొంచి ఉందన్నారు.కొందరు తమ సరదా కోసం ఇలాంటి వీడియోలను ఎడిట్ చేసి షేర్ చేస్తే.. వాటి కారణంగా ఇతరులు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి ఘటనలను టీజీ ఆర్టీసీ సీరియస్‌గా తీసుకుంటుందని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.


# రేవంత్ వర్సెస్ కేటీఆర్

**హైదరాబాద్, ప్రజావినికిడి,:**
బొగ్గు గనుల వేలంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఎక్స్ వేదికగా ట్వీట్ల యుద్ధం సాగింది. 'రేవంత్ గారూ' అని కేటీఆర్ ట్వీట్ చేసి ప్రశ్నిస్తే... 'కేటీఆర్ గారూ' అంటూ రేవంత్ రెడ్డి ప్రతిస్పందించారు.పీసీసీ అధ్యక్షుడిగా 2021లో మీరు బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, 4 బ్లాక్‌లను సింగరేణికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం గుర్తుంచుకోవాలంటూ నాడు రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని... కానీ అప్పుడు వేలాన్ని వ్యతిరేకించి, ఇప్పుడు వేలం పాట కోసం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను పంపించడం ఏమిటని విమర్శించారు. మీలో మార్పుకు గల కారణాలు చెప్పాలని నిలదీశారు. బొగ్గు క్షేత్రాలను వేలం వేయడం ద్వారా సింగరేణిని ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మీరు గతంలో చెప్పారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం గతంలో గుజరాత్, ఒడిశాలలో ప్రభుత్వరంగ సంస్థలకు గనులను నేరుగా కేటాయించిందని, ఇప్పుడు సింగరేణికి కేటాయించాలని మీరు ఎందుకు అడగడం లేదని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.కేటీఆర్ ట్వీట్‌ను రేవంత్ రెడ్డి రీట్వీట్ చేస్తూ సమాధానం ఇచ్చారు. పదేళ్లుగా మీరు తెలంగాణ ఏం చెబుతుందో పట్టించుకోలేదని... ఇప్పుడు కూడా మీది అదే ధోరణి అని కేటీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ నాయకులు, కేడర్ అంతా కేంద్ర ప్రభుత్వ, గత కేసీఆర్ ప్రభుత్వ ప్రైవేటీకరణను వ్యతిరేకించిందని పేర్కొన్నారు. సింగరేణి మొదటి, రెండో బ్లాక్‌లను కేంద్రం విక్రయించినప్పుడు కేసీఆర్ సీఎంగా ఉన్నారని... నాడు అరబిందో, అవంతిక కంపెనీలకు విక్రయించారన్నారు. ఆ రోజు బీఆర్ఎస్ ప్రైవేటీకరణను వ్యతిరేకించలేదని విమర్శించారు.
మా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సింగరేణి బ్లాక్‌ల ప్రైవేటీకరణను, వేలాన్ని వ్యతిరేకిస్తున్నారని... అదే సమయంలో అవంతిక, అరబిందోలకు విక్రయించిన బొగ్గు బ్లాక్‌లను రద్దు చేసి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. తెలంగాణ ప్రజలు, వారి ప్రయోజనాలు, ఆస్తులు, హక్కులు, భవిష్యత్తు... కాంగ్రెస్‌తోనే ంరక్షితమన్నారు. మన బొగ్గు గురించి మాత్రమే కాదు... ప్రజల ప్రతి హక్కు గురించి పోరాడుతామన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలి..

## నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..





ప్రజావినికిడి,(నాగోల్):
నాగోల్ డివిజన్ లోని రాజీవ్ గాంధీ నగర్ ప్రైమరీ స్కూల్ లో నూతనంగా డిజిటల్ స్క్రీన్ నీ ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ఈ సందర్భంగా కార్పొరేటర్మాట్లాడుతూ, విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని చెప్పారు.ప్రభుత్వ బడులలో అన్ని వసతులు ఉన్నాయని తల్లిదండ్రులు ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు.మన బస్తీ లోని పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని పాఠశాల అభివృద్ధికి బాగా కృషి చేస్తున్నారని తెలిపారు.
మన ప్రభుత్వ పాఠశాల లో ఇంగ్లీష్ మీడియం లో బోధన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, ఎఫ్ ఎల్ ఎన్ తొలిమెట్టు ద్వారా ప్రతీ విద్యార్థి వ్యక్తిగత పర్యవేక్షణ సులభతరమైన మూల్యాంకనం,ప్రతీ నెల మూడవ శనివారం తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతిపై చర్చించి వారి నైపుణ్యం సామర్థ్యాలు పెంచుటకు కృషి చేస్తున్నామని తెలిపారు.డబ్బులు ఎవరికీ ఊరికే రావు.ప్రయివేటుకు పోయి డబ్బులు చెల్లించే బదులు మన బస్తీలోని మన ప్రభుత్వ బడిలోనే మీ పిల్లలందరినీ చేర్పించండి అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాకు బొంద పెట్టుకునే హక్కు లేదా..

**సచ్చిన శవాలపై రాజకీయాల..**
**డబ్బుతో బొందలను కూడా ఆక్రమించవచ్చా**
**ఇదెక్కడి న్యాయం..?**



ప్రజావినికిడి,(రంగా రెడ్డి):
మాకు బొంద పెట్టుకునే హక్కు లేదా అని రంగారెడ్డి జిల్లా,శంకర్ పల్లి మండలం, కొజ్జాగూడ గ్రామస్తులు ప్రశ్నించారు.తరాలుగా ఆ గ్రామంలోని సర్వే నంబర్ 85 లో స్మశాన వాటిక నిర్వహిస్తున్నామన్నారు ప్రస్తుతం అదే గ్రామానికి చెందిన జొన్నాడ నర్సింలు ఈ భూమి తను కొనుగోలు చేశానని తనదని అంటున్నాడని తెలిపారు. ఇందుకుగాను అక్కడి స్మశాన వాటిక వద్ద గ్రామస్తులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన వేణుగోపాల్ దొరకు సంబంధించిన భూమిని తరాల కిందట స్మశాన వాటికకు కేటాయిస్తూ మౌఖికంగా తెలిపారని అన్నారు.ఆనాటి నుండి నేటి వరకు గ్రామంలోని అన్ని కులాల వారు ఇక్కడ స్మశాన వాటిక నిర్వహిస్తున్నారని అన్నారు.1.16 ఎకరాలకు సంబంధించిన ఈ భూమిని జొన్నాడ నర్సింలు తన పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఇప్పుడు దానిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రెవెన్యూ రికార్డు (పహాణీ) ల్లో 1955 నుండి ఈ భూమి స్మశాన వాటికగా నమోదు చేయబడి ఉందన్నారు.నర్సింలు తండ్రిని కూడా ఇక్కడే ఖననం చేశారని తెలిపారు.గ్రామంలోని 150 కుటుంబాలకు, 500 మంది జనాభా ఉంటారని,వీరంతా దీనిని ఉపయోగిస్తారని అన్నారు.దీంతో పాటు ఇతర సర్వే నెంబర్లను కూడా అతని పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, ఇందులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి భవనాలతో పాటు ఒక గుడి కూడా ఉందని తెలిపారు. అతనికి భూమి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన సి.తరుణ్ కుమార్,సిహెచ్. వేణుగోపాల్ రావులు ఎవరో తమకు తెలియదని అన్నారు. 70,80 సంవత్సరాల క్రితం మరణించిన వేణుగోపాల్ రావు పేరున ఉన్న ఈ భూమి 2021లో వీరి పేరు పైన ఎలా పట్టా అయిందని ప్రశ్నించారు.ఇది తప్పకుండా అక్రమ రిజిస్ట్రేషన్ అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.దీనిపైన రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు రిజిస్ట్రేషన్ రద్దు చేసి, 85 సర్వే నెంబర్ లోని 1.16 ఎకరాల భూమిని స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. అప్పటివరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# స్నేహపురి కాలనీ లోనినూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ పవన్ కుమార్..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** శుక్రవారంరోజు కొత్తపేట డివిజన్ స్నేహపురి కాలనీలో రోడ్ నెంబర్ ఐదులో 42 లక్షల వ్యయంతో వేస్తున్నటువండి నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ దగ్గరుండి పరిశీలించడం జరిగింది.అనంతరం రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని వర్షాకాలంలో ఎక్కడ కూడా నీళ్లు ఆగకుండా సరైనటువంటి లెవెల్స్ చూసుకుని వేసేలా చూడాలని ఎఈ మాత్రునాయక్ కు తెలియజేశారు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలియజేశారు.ఈ పరిశీలనలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, నాయకులు కొత్త తిరుమల,వెంకట్ రెడ్డి, తోట మహేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# యోగ దినోత్సవం వేడుకలు పాల్గొన్నా కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
శుక్రవారంరోజు అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా కొత్తపేట డివిజన్ న్యూ మారుతి నగర్ కమ్యూనిటీ హాల్ మరియు న్యూ నాగోల్ సీనియర్ సిటిజన్ భవన్ లో భరత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ దినోత్సవం వేడుక కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం వారు అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శనివారం 22 జూన్ 2024

# త్రాగునీటి కోసం తండ్లాట..

## వచ్చి రాని మిషన్ భగీరథ వాటర్
## మూడు నెలలుగా మారని త్రాగునీటి కష్టాలు...
## నిద్రవస్థలో అధికార యంత్రాంగం..



ప్రజావినికిడి, (చెన్నూర్):జూన్ 21, మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలో రాయపేట గ్రామంలో గత మూడు నెలలుగా తాగునీరు లేక జనాల గొంతులో ఎండుతుంటే సంబంధిత అధికారులు నిద్రవస్థలోనే ఉంటున్నారు.వచ్చిరాని మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఊర్లో ఉన్న బోర్ల నీళ్లకే పరిమితమయ్యారు.మిషన్ భగీరథ నీరు అంతంత మాత్రమే రాగా ఊర్లో ఉన్నా బోరు చెడిపోవడంతో.మూడు నెలల కిందట రిపేరు చేసించడానికి వచ్చన వారు బోరు తీస్తుండగా బోరు పికే మిషన్ సరిగా పట్టుకోకపోవడం తో బోరు అదే బావిలోనే పడిపోయింది.దాని తీయడానికి విలు లేకుండా పోయింది.ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప మరొక బోరు బావిలో గ్రామ పంచాయతీ నిధులనుంచి స్టానిక చెన్నూరు ల్లో ఉన్న ఒక షాప్ లో నుంచి యాభై వేల రూపాయలతో కొత్త బోరు మోటారు తీసుకువచ్చి.వేరే బోరు బావిలో వేశారు.అది వేసిన నాలుగు రోజులకే తెచ్చిన కొత్త మోటార్ చెడిపోయింది.నాణ్యత లేని వస్తువులు తెచ్చి గ్రామపంచాయతీలకు అందిస్తూ గవర్నమెంట్ ఆదాయాన్ని వృధా చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు.సంబంధిత అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు తాగునీటి వసతి కరువైంది ఓ పక్క ఎండాకాలం మండిపోతుంటే మరో పక్క వానాకాలం రావడం తో వ్యవసాయ పనులకు పోయి వచ్చే సరికి ఇంటికాడ నీరు లేక స్థానం చెయ్యడానికి కూడా నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల గోడు పట్టించుకునేవారు కరువయ్యారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు.నిద్రవస్థను వీడి రాయిపేట ప్రజలకు నీటినీ కల్పించాలని లేనిపక్షంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు అధికారులను హెచ్చరించారు.

# తనువును,మనస్సును ఆత్మను ఏకం చేసే ఒక సాధనం యోగ..

## అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు.. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా నిజాం కాలేజీ గ్రౌండ్ లో అటల్ బిహారి వాజపేయి ఫౌండేషన్ ఆధ్వర్యంలోనిర్వహించినయోగ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి,కేంద్ర సహాయ మంత్రివర్యులు సతీష్ చంద్ర దుబే,డా:లక్ష్మణ్ ఎంపి తో కలసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,యోగా.. మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందని, యోగాసనాల ప్రాధాన్యతని బట్టి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్



21న ప్రకటించారని అన్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా డే ని సెలబ్రేట్ చేసుకుంటున్నారని అన్నారు.అదేవిదంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అనే థిమ్ తో 2024 లో మోడీ గారి నేతృత్వంలో కొనసాగుతుందని అన్నారు.శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పని చేస్తుందని అన్నారు.యోగ ద్వారా ప్రపంచానికి మన భారతీయ సంస్కృతి గొప్పతనం తెలుస్తుందని అన్నారు.యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా అందరికీ ఉపయోగ పడుతుందని,దీని ద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక స్థితి,భౌతికంగానే కాకుండా మానసికమైన వివత్వం లభిస్తుందని అన్నారు.

# ఖైరతాబాద్ ఇంచార్జ్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్.ఆనంద్ కుమార్ గౌడ్..

ప్రజావినికిడి,(హైదరాబాద్): శుక్రవారం రోజు ఖైరతాబాద్ ఇంచార్జ్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు గోశామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.త్వరలో రానున్న బోనాల పండుగ సందర్భంగా పెండింగ్ పనుల అంశం ఆయనతో చర్చించారు. కచ్చి మోరి,టెంప్రవరి లైట్స్,ప్యాచ్ వర్క్స్ పై ఆయనతో మాట్లాడారు. గోశామహల్ నియోజకవర్గంలో అనేక ఆలయాలు ఉన్నాయని... వాటికి అన్ని సదుపాయాలు కల్పించి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆనంద్ కుమార్ గౌడ్ కోరారు.సానుకూలంగా స్పందించిన ఆయన కింది



స్థాయి అధికారులకు ఆయా పనులకు సంబంధించిన ఎస్టిమేట్ వేసి,పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో బుధువారం,ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరుపుకుంటారని, దానిని దృష్టిలో పెట్టుకొని,గతంలో కంటే ఘనంగా ఏర్పాట్లు చేయాలని కోరారు.గోశామహల్ ప్రజలు కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలి ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని.. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నరు. నియోజకవర్గ సమస్యలపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు ఆనంద్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.ఆయనకు ఇంచార్జ్ జోనల్ కమిషనర్ వచ్చినందుకు ఆయనకు పులా బుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ఎమ్ కృష్ణ , ఎమ్ ధర్మేందర్,డి. వెంకటేష్,టి.దేవేందర్, ఓ కిషోర్,ఎమ్ వెంకటేష్ జ్ నాగేశ్వర్ రావు,ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొన్న ఈటెల రాజేందర్...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర X రోడ్ లో శివోహం యోగ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ వారి ఆధ్వర్యంలో యోగ గురువు రవీందర్ రాజ్ నిర్వహించిన యోగ కార్యక్రమం లో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అలాగే బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ సర్కిల్ డి.సి నర్సింహా,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పులి బలరాం,ప్రధాన కార్యదర్శి రమేష్, నాగదీప్ గౌడ్, వీరేశం, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేట ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద వారం రోజుల క్రితం ఒక వృద్ధుడు ఉన్నాడని దుండిగల్ పోలీసు వారికి 100 డయల్ ద్వారా స్థానికులు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన దుండిగల్ పోలీసు వారు ఆ వృద్ధుని అరుంధతి హాస్పిటల్ లో చేర్పించారు.ఐదు రోజుల తర్వాత ఆ వృద్ధుని అనారోగ్యం క్షీణించడంతో గాంధీ హాస్పిటల్ కి చేర్పించారు.అక్కడ నిన్న ఆ వృద్ధుడు చనిపోవడం జరిగింది.వృద్ధుని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నిత్యజీవితంలో ప్రజలందరూ యోగాసనాలు అలవర్చుకోవాలి...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్) :అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ సాధనలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ,యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యం అని అన్నారు.యోగా అనేది మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన అమూల్యమైన బహుమతి.యోగా అనేది మనస్సు మరియు శరీరం, ఆలోచన అలాగే చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుంది..మన ఆరోగ్యానికి మరియు మన శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానం. యోగా అంటే వ్యాయామం మాత్రమే కాదు..మీతో ప్రపంచంతో అలాగే



ప్రకృతితో ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడానికి ఇది ఒక మార్గం."అని సురేష్ రెడ్డి అన్నారు.ప్రతి ఒక్కరు యోగ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా దినోత్సవం సందర్బంగా అందరికి సూచించారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సిఐ వెంకటేశం..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): లంచం తీసుకుంటూ ఓ సీఐ వెంకటేశం రెడ్ హ్యాండెడ్ గా దొరికాడు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం సీఐ వెంకటేశం ఓ కేసు పరిష్కారం విషయమై రూ..లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు.ఈ మేరకు సూరారం పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.కాగా ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన మహానేత ప్రొ.జయశంకర్

## : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుది శ్వాస వరకు పోరాడిన మహాయోధుడు, తెలంగాణా జాతి పిత ప్రోపెసర్ జయశంకర్ సార్ అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. తెలంగాణా జాతి పిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్బంగా నిజాంపేట్ లోని రాజీవ్ గృహకల్పలో గల ప్రొ.జయశంకర్ సార్ విగ్రహానికి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ తో తో కలిసి పూలమాల 6జవనివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, తెలుగు,ఉర్దూ,హింది, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ



ఉద్యమానికే తన జీవితాన్ని చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు.1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. ఈ కార్యక్రమంలో 31%డ%33వ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,ముత్యాలు, నాయకులు దశరథ్, స్థానిక నాయకులు ఖలీల్,చుక్క వెంకటేష్, శ్రీను,తొంటా చందు, స్థానిక నాయకురాలు నర్మదా,స్వర్ణ కుమారి, సరస్వతి,మంజుల, వెంకటమ్మ,అన్నపూర్ణ, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములకుంట పార్కులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బండారి లేఅవుట్ శ్రీరాములకుంట పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ మరియు బిజెపి నాయకులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యోగ అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగమై మన సనాతన ధర్మంలో ఇమిడిపోయిందని యోగము అంటే సాధన ఈ సాధన చేయడం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా యోగ మాస్టర్ ప్రసాద్ వివిధ ఆసనాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మోర్చా నాయకుడు దాసి నాగరాజ్,29వ డివిజన్ అధ్యక్షులు సచిన్ 26వ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ రాజ్,9 డివిజన అధ్యక్షులు ఉదయ్, రచ్చ చక్రధర్,కౌసల్య కాలనీ అధ్యక్షులు శివప్రసాద్,కూన ప్రసాద్,బాబు చౌదరి ఉమా మహేష్ కాలనీ ప్రజలు మరియు వివిధ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ జన్మదిన వేడుకలు...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం.ప్రతాప్ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సుభాష్ నగర్,నందానగర్, గాంధీనగర్ అలాగే తదితర ప్రాంతాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు.

## ఆకృతి ఆశ్చర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్) :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ మైత్రి నగర్ అధ్యక్షులు గట్టు అశోక్ ఆకృతి ఆశ్చర్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సురేష్ రెడ్డి మైత్రి నగర్ అధ్యక్షులు గట్టు అశోక్ పాల్గొని వినికిడి సమస్య పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని క్యాంప్ నిర్వాహకులు తెలిపారు.ఈ క్యాంప్ లో భాగంగా వినికిడి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సేవలందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శివ గౌడ్ జైసీవిర్. మీరజ్,బాలస్వామి కుమారస్వామి తారాసింగ్,కృష్ణ. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ మేనేజ్మెంట్ ఆవరణలో యోగా దినోత్సవం...



అంబర్పేట్, జూన్ 21, ప్రజా వినికిడి: ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బాగ్ అంబర్పేట్ డివిజన్ డి.డి కాలనీ హెూటల్ మేనేజ్మెంట్ లో యోగా దినోత్సవం జరిగింది. ఈ యోగా కార్యక్రమంలో బాగ్ అంబర్పేట్ డివిజన్ బిజెపి నాయకులు చుక్క జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ లో ఘనంగా "అంతర్జాతీయ యోగా దినోత్సవ" వేడుకలు...

**అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద..**

**యోగను అభ్యసించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత లభిస్తుంది: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద..**





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్)
129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ లోని ఎం.జే గార్డెన్స్ నందు శివశక్తి ధ్యాన యోగ ఆధ్వర్యంలో నిర్వహించిన "అంతర్జాతీయ యోగా దినోత్సవం" వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అతి పురాతనమైన భారతీయ సంస్కృతిలో భాగమైన యోగను అభ్యసించడం ద్వారా శారీరక ధృడత్వంతోపాటు మానసిక పరిపక్వత లభించి లక్ష్యంపై దృష్టి సారించవచ్చున్నారు. నేను గత 14 సంవత్సరాలుగా నిత్యం యోగాను చేయడం ద్వారా ఇటుగా ఉండగలుగుతున్నానని,ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసించి ప్రపంచానికి యోగా విశిష్టతను తెలియజేయాలన్నారు.అనంతరం శివశక్తి ధ్యానయోగ నిర్వాహకులు,యోగ ఆచార్యులు మల్లేష్ మాట్లాడుతూ, యోగాను ఆదేశించడం ద్వారా ప్రతి మనిషి దృఢంగా తయారవుతారన్నారు. అంతేకాక యధా రాజా... తథా ప్రజా అన్నట్టుగా కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద నిత్యం యోగ చేస్తూ ఫిట్ గా ఉండటం వల్లే ప్రజలందరినీ కలుస్తూ కుత్బుల్లాపూర్ ను అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారన్నారు. నాయకుడు ఫిట్ గా ఉన్నప్పుడే ఆ నియోజకవర్గంలోని ప్రజలు కూడా ఫిట్ గా ఉంటారన్నారు.మన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద శివశక్తి ధ్యాన యోగ కేంద్ర బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్,రుద్ర అశోక్, ముకుందం,మల్లారెడ్డి, రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా,సాజిద్, ముకుందం,యోగా ఆచార్యులు పూర్ణ సాయి,విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి యోగ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం..

**తనువును, మనస్సును,ఆత్మను ఏకం చేసే మహత్తర సాధనమే యోగ... మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి..**

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కమిషనర్ రామకృష్ణరావు తో కలసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ లో ప్రగతి యోగ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా శిబిరంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక సాధనను సాధించడానికి పురాతన మార్గమని ప్రధానంగా భారతదేశంలో 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించిందని, యోగా అనేది మనిషి తను వును, మనస్సును,ఆత్మను ఒకచోట చేర్చడానికి ప్రయత్నించే సాదరమే యోగా..అందరూ ప్రతీ రోజు యోగ



చేయాలని,ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,ప్రగతి యోగ సెంటర్ మాస్టర్ మాటం



మల్లేష్,ఇతర ముఖ్య సభ్యులు,ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లక్ష్మీ నగర్ కాలనీ లో బోరేవెల్స్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీ అలాగే మసీద్ ప్రాంతంలోని వాసులు ఎదురుకుంటున్ననీటి సమస్యని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా వారు ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు కి విన్నవించుకోగా వారు సానుకూలంగా స్పందించి సీఎం సహాయనిధి నుండి స్పెషల్ డెవలప్ ఫండ్ (5 లక్షల రూ) మంజూరు అయినందున శుక్రవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి బౌరంపేట్ ఇందిరమ్మ , లక్ష్మి నగర్ కాలనీ మరియు మసీద్ ప్రాంతంలో 2 బోరెవెల్స్ ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి, పి.ఏ.సి మాజీ చైర్మన్ బెంబిడి మల్లారెడ్డి,13 వార్డ్ కౌన్సిలర్ నర్స రెడ్డి బాల్ రెడ్డి,దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సి సెల్ చైర్మన్ సల్మాన్ రాజ్,దళిత సంఘాల నాయకులు చింతకింది నారాయణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల



సంజీవ రెడ్డి,పెరిక శివ,నర్సింగ్ రావు,రాజు,వెంకటేష్, షరీఫ్,గౌస్ భాయ్, నయీమ్,రాజు, మహిళా నాయకులు మాదులత,కమలమ్మ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులకు ఘనస్వాగతం...

ప్రజావినికిడి,(అంబర్పేట్): జూన్ 21
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ ని పదవి బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా బేగంపేట విమానాశ్రయం నుంచి బిజెపి రాష్ట్ర కార్యాలయం వరకు పెద్ద ఎత్తున కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్, కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# అనే నేను






- తొలుత చంద్రబాబు.. మంత్రుల తర్వాత జగన్.. శాసనసభలో ప్రమాణ స్వీకారం
- సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- 'జనగణమన' గేయంతో సభ ప్రారంభం
- చంద్రబాబును ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న పవన్ కల్యాణ్
- ముభావంగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్

## కొలువుదీరిన కొత్త శాసన సభ

జూన్ 21(ప్రజావినికిడి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి హోదాలో సభలో అడుగుపెట్టిన చంద్రబాబుకు సభ్యులు ఘన స్వాగతం పలికారు. అప్పటికే సభకు చేరుకున్న పవన్.. చంద్రబాబును కలిసి ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం గెలిచింది.. గౌరవ సభకు స్వాగతం' అంటూ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తన స్థానంలో ఆసీనులయ్యాక 'జనగణమన' గీతాన్ని ఆలపించారు. అనంతరం సభ్యులకు ప్రొటెం స్పీకర్ సభా నియమాలు వివరించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభ నియమాలు పాటిస్తానని మరోమారు ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు సభ్యులందరూ దైవసాక్షిగానే ప్రమాణం చేశారు. మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత వైసీపీ అభ్యర్థన మేరకు వైసీపీ అధినేత జగన్ ప్రమాణం చేశారు. తొలుత చంద్రబాబునాయుడు తర్వాత జనసేన చీఫ్, డిప్యూట్ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ ప్రమాణం చేశారు. ఆ తర్వాత వరుసగా అనిత, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, కందుల దుర్గేశ్, ఎన్ఎండీ ఫరూఖ్, బీసీ జనార్దన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎస్. సవిత, డోలా బాలవీరాంజనేయస్వామి, శ్రీనివాస్



కొండపల్లి, వాసంశెట్టి సుభాష్ ప్రమాణ స్వీకారం చేశారు.
మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముభావంగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అక్షర క్రమం ప్రకారం ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణం చేశారు. జగన్ ప్రమాణ స్వీకారం ముందు వరకు కోలాహలంగా కనిపించిన సభ.. జగన్ చేస్తున్నప్పుడు నిశ్శబ్దంగా మారిపోయింది.

## ఐటిఐఆర్ రద్దు చేసింది మోడీ సర్కారే: జగ్గారెడ్డి

హైదరాబాద్, జూన్ 21(ప్రజావినికిడి::గతంలో ఐటీఐఆర్‌ను కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపిఏ ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆ తర్వాత వచ్చిన మోడీ సర్కార్ రద్దు చేసిందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. రద్దు చేసిన ఐటీఐఆర్‌ని తెప్పించాల్సిన బాధ్యత కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లదేనని స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటీఐఆర్ కోసం ఆ నాడు యూపీఏ ప్రభుత్వం అన్ని పర్మిషన్లు ఇచ్చిందని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీఐఆర్ వస్తే ఈ పదేండ్లలో 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చేవని అన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి యువతను ఆకర్షించేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు తప్ప తెలంగాణ నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న బీజేపీ నేతలు ఏనాడు ఐటీఐఆర్ పై చర్చ చేయలేదని విమర్శించారు.

ఎప్పుడు చూసినా గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు తప్ప చేసేది ఏమీలేదని ఎద్దేవా



చేశారు. హైదరాబాద్ సేఫ్ జోన్ ప్రాంతం అని అప్పుడు సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ ఐటిఐఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ పదేళ్ల సమయాన్ని కిషన్ రెడ్డి, దత్తాత్రేయలు వృధా చేశారని అన్నారు. తెలంగాణలో ఉన్న 4 కోట్ల మందిలో 50 లక్షల మందికి వెసులు బాటు కలిగేదని అన్నారు. కుల వృత్తుల వాళ్ళకి కూడా ఉపాధి దొరికేదని తెలిపారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని తమ యూపిఏ ప్రభుత్వం ఐటిఐఆర్‌ను మంజూరు చేసిందని, కానీ ఇన్నాళ్లు అధికారంలో ఉన్న బీజేపీ మంత్రులు కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే సర్కార్ ఐటీఐఆర్ రద్దు చేస్తే చర్చ లేకుండా పోయిందని అన్నారు. జెండాలు పట్టుకుని జై శ్రీరామ్ అంటారు కానీ బతకడానికి అక్కరకు వచ్చే ఐటిఐఆర్ గురించి మాత్రం పట్టించుకోలేదని తెలిపారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లు తక్షణమే ఐటీఐఆర్‌ను మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్ హైదరాబాద్ గడ్డ మీద అడుగుపెట్టగానే ఐటీఐఆర్ తెస్తానని అని ఉంటే బాగుండేదని, భాగ్యలక్ష్మి అమ్మవారిని బంగారు దేవాలయం చేస్తా అన్నారని అన్నారు. ఆకలితో ఉన్న వాళ్లకు అన్నం పెట్టాలి తప్ప సెంటిమెంట్ తో రెచ్చగొట్టడం మానుకోవాలని తెలిపారు. ఐటిఐఆర్ తెచ్చే వరకు కేంద్ర మంత్రులకు గుర్తు చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నుంచి చేరికల అంశం ముఖ్యమంత్రి పరిధిలోనిదని చెబుతూ తన పరిధికి మించి స్పందించనని, రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట తప్పనని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## పోక్సో కేసులో నిందితుడికి జైవిత ఖైదు



**హైదరాబాద్, జూన్ 21 (ప్రజా వినికిడి):**
బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి జీవిత ఖైదు, రూ.5,000 జరిమానా విధిస్తూ నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన బాలికపై ఆమె తండ్రి మే, 15, 2022న అత్యాచారం చేశాడు. నిందితుడికి ఎనిమిది మంది పిల్లలు ఉన్నారు. ఇందులో బాలిక రెండో సంతానం, బాలిక అన్నలతో కలిసి వేరే గదిలో కలిసి నిద్రిస్తోంది. అదే సమయంలో బాలిక తండ్రి వచ్చి అత్యాచారం చేశాడు.

బాలిక గాఢ నిద్రలో ఉండడంతో గుర్తించలేదు. దీనిని అడ్వాన్‌టేజ్‌గా తీసుకున్న నిందితుడు 18, మే,2022న మరోసారి బాలికపై అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపివేస్తానని బెదిరించాడు. తర్వాత బాలిక తల్లికి చెప్పడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సాక్షాలను సేకరించిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టడంతో నాంపల్లి కోర్టు తీర్పు చెప్పింది.

## నాగర్ కర్నూలు ఘటన సిగ్గుపడే చర్య
### : కేంద్ర మంత్రి బండి సంజయ్



ఇల్లందకుంట **జూన్ 21 (ప్రజా వినికిడి):**
నాగర్ కర్నూల్ జిల్లాలో నిరుపేద చెంచు మహిళపై జరిగిన దారుణం సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంటలో ఆయన మీడియాతో మాట్లాడుతూఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతూ అడ్డగోలు దందాలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న క్రిమినల్స్ పై చర్యలు తీసుకోకుండా వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే కిరాతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తప్పు చేయాలనుకునే క్రిమినల్స్ గజగజ వణికేలా ఉక్కుపాదం మెపాలన్నారు.రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అనవసర అంశాలను పక్కనబెట్టి ఎన్నికల హామీల అమలుపై చర్చించాలని సూచించారు. నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతోందని, పనికిరాని సమస్యలపై చర్చ పక్కనపెట్టి, ఇచ్చిన హామీలు ఎప్పటికి అమలు చేస్తారో అందుకు అయ్యే ఖర్చుపై చర్చించాలన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం..



**హైదరాబాద్, జూన్ 21 (ప్రజా వినికిడి):**
రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలన్న సంచలన నిర్ణయం తీసుకుంది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ నిర్ణయంపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన ప్రభుత్వం ఈరోజు (జూన్ 21) తెలంగాణ సచివాలయంలో రెండు మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించింది.పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో పాటు సీఎస్ శాంతికుమారి ఈ మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్‌గా ఎదగాలని, దేశానికే ఆదర్శంగా నిలవాలని మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి ఆకాంక్షించారు.ప్రతి ఇంటి అమ్మచేతి వంటలా మహిళా శక్తి క్యాంటిన్లు నాణ్యతకు మారుపేరుగా నిలవాలని పల్లె రుచులు, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సాంప్రదాయ ఆహార పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని అన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో 151 మహిళా శక్తి క్యాంటిన్లు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు.


## డాక్టర్ నూకపందు వెంకన్నకు
## ఉప్పు సత్యనారాయణ ఘన సన్మానం...




**హైదరాబాద్, జూన్ 21 (ప్రజా వినికిడి):**
సౌదీ అరేబియాలోని రాజధాని రియాద్ లో ప్రిన్స్ అత్తం బిన్ అబ్దుల్ యూనివర్సిటీ (PSAU) ప్రభుత్వ యూనివర్సిటీలో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ నూకపందు వెంకన్నను ఉప్పు సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. అంబర్ పేట్ లోని ఆయన కార్యాలయంలో డాక్టర్ నూకపందు వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రియాద్ నుండి ఇండియాకు వచ్చిన వెంకన్న తన ఆత్మీయులు, బంధుమిత్రులతో కలిసిన సందర్భంగా పలు విషయాలను ప్రస్తావిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. అందులో భాగంగా వారిరువురు కలుసుకొని పలు విషయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆత్మీయంగా పలకరించి కుశల ప్రశ్నలు వేసుకున్నారు. అనంతరం ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ఇంగ్లీష్ ఫారన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (EFLU) లో నూకపందు వెంకన్న ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పొంది, ప్రపంచ కుబేర దేశమైన సౌదీ అరేబియాలో ప్రభుత్వ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా రాణించడం గర్వకారణం అన్నారు. స్వదేశంపై అభిమానంతో తిరిగి ఇండియాకు వచ్చి ఇక్కడే స్థిరపడి పలువురు విద్యార్థులకు బోధన చేయాలన్నదే తన తాపత్రయం అని డాక్టర్ నూకపందు వెంకన్న అన్నారు. అదేవిధంగా పలు వ్యాపారాలను స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని తన ధ్యేయమని తెలిపారు. ఇదిలా ఉండగా డాక్టర్ నూకపందు వెంకన్న స్వస్థలం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నడిగూడెం మండలం (ప్రస్తుతం సూర్యాపేట జిల్లా).అంతే కాకుండా డాక్టర్ నూకపందు వెంకన్న బహు భాష కోవిదులు కావటం మరో విశేషం.

# వరుణ్ తేజ్ రూటు మార్చాడు కానీ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కు బాక్సాఫీస్ తత్వం బోధపడుతోంది. ప్రయోగాల పేరుతో బాలీవుడ్ స్టైల్ లో ఏదో కొత్తగా ట్రై చేద్దామనుకుని వరసగా మూడు డిజాస్టర్లు తగిలేసరికి మార్కెట్ రిస్క్ లో పడింది. గని, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ ఒకదాన్ని మించి మరొకటి దెబ్బ కొట్టడమే కానీ అంతకు ముందు వచ్చిన డీసెంట్ ఓపెనింగ్స్ ని సైతం అమాంతం తగ్గించేశాయి. వీటి ప్రభావం ఎంత ఉందంటే నిర్మాణంలో ఉన్న మట్కా సైతం కుదుపులకు లోనవుతోంది. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ పీరియాడిక్ గ్యాంగ్ స్టర్ డ్రామా షూటింగ్ ప్రస్తుతం కొనసాగుతోంది. ఇదిలా ఉండగా తాజాగా ఇతనో లవ్ స్టోరీకి ఓకే చెప్పాడనే వార్త అభిమానులకు సంతోషాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే వరుణ్ తేజ్ కెరీర్లో పెద్ద హిట్స్ గా నిలిచిన ఫిదా, తొలిప్రేమ రెండూ ఈ జానర్ వే. ఎఫ్ 2, ఎఫ్ 3లో వెంకటేష్ డామినేషన్ ఉంటుంది కనక వాటిని పరిగణనలోకి తీసుకోలేం. రూటు మార్చడం వరకు సంతోషమే కానీ దీనికి దర్శకుడు విక్రమ్ సిరికొండ కావడమే అసలు ట్విస్టు. రవితేజకు టచ్ చేసి చూడు రూపంలో షాక్ ఇచ్చింది ఇతనే. ఎన్నో బ్లాక్ బస్టర్లలో రచయితగా, సహాయకుడిగా గొప్ప పనితనం ఉన్న విక్రమ్ డైరెక్షన్ డెబ్యూకి మాత్రం దారుణమైన ఫలితాన్ని అందుకున్నాడు. టచ్ చేసి చూడు తర్వాత మళ్ళీ కనిపించనే లేదు. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత అంటే ఆశ్చర్యం కలిగించే విషయమే. అయితే కథ చాలా డిఫరెంట్ గా వచ్చిందని, అందుకే విక్రమ్ గత చిత్రం ఫలితంతో సంబంధం లేకుండా వరుణ్ తేజ్ ఓకే చెప్పాడని అంటున్నారు. మరో బలమైన కారణం ఉంది.



# 'మనిషి మారడు.. మారలేదు'..

## కల్కి సెకండ్ ట్రైలర్ వేరే లెవల్!





కల్కి 2898 ఏడీ మూవీ కోసమే ఇప్పుడు ఎక్కడ చూసినా చర్చ నడుస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబోలో వస్తున్న ఈ సినిమా కోసం అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమా మరో 6 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ మేకర్స్ వినూత్నంగా ప్రమోషన్స్ చేస్తున్నారు. కొత్త కొత్త ప్లాన్లతో అందరి దృష్టి తమవైపు తిప్పుకుంటున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్సెస్, ప్రీ లూడ్ వీడియోస్ వేరే లెవల్ లో ఆకట్టుకున్నాయి. కొన్ని రోజుల క్రితం మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్.. సినిమాపై అంచనాలను పెంచేసింది. హాలీవుడ్ రేంజ్ లో మూవీ ఉండనున్నట్లు ఈజీగా చెప్పేసింది. తాజాగా ఫైనల్ వార్ పేరుతో మరో ట్రైలర్ ను రిలీజ్ చేశారు. కల్కి ఫస్ట్ ట్రైలర్ అంచనాలు పెంచితే.. రీసెంట్ ట్రైలర్ ఆకాశాన్ని తాకేలా చేసేసింది. సమయం వచ్చింది.. అంటూ అశ్వత్థామ రోల్ లో అమితాబ్ చెప్పిన డైలాగ్ తో రిలీజ్ ట్రైలర్ ప్రారంభమైంది. ఆ తర్వాత దీపిక కడుపులో ఆ భగవంతుడే ఉన్నాడని చెబుతారు అమితాబ్. ఆ బిడ్డను కాపాడడానికి ప్రత్యర్థులతో యుద్ధానికి సిద్ధమవుతారు. భైరవ పాత్రలో ప్రభాస్ తో అమితాబ్ ఫైట్ చేస్తారు. ఆ సమయంలో విజువల్స్ అదిరిపోయాయి. మనిషి మారడు.. మారలేదు అంటూ విజువల్ ఫీస్ట్ తో వచ్చిన డైలాగ్ ఆకట్టుకుంటోంది. ఆ తర్వాత ట్రైలర్.. అంతా ఎమోషనల్ మోడ్ లోకి వెళ్లింది. దీపికను చంపడానికి పెద్ద ఎత్తున ప్రయత్నిస్తుంటారు. ట్రైలర్ చివరలో ప్రభాస్ పెద్ద రోబోతో ఫైట్ కు రావడం హైలెట్ గా నిలిచింది. ప్రభాస్ మరోసారి అదరగొట్టేశారు. యాక్షన్ సీక్వెన్సులు సినిమాకే హైలెట్ గా ఉండనున్నాయని అర్థమవుతోంది. అసలు దీపిక కడుపులో ఉన్న బిడ్డ ఎవరు? ఎందుకు చంపడానికి ప్రయత్నిస్తారు? చివరకు ఏం జరిగింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై రూ.600 కోట్లకు పైగా బడ్జెట్ తో అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ తో పాటు అనేక మంది ప్రముఖులు నటిస్తున్నారు. సంతోష్ నారాయణ్ మ్యూజిక్ అందిస్తున్నారు. హాలీవుడ్ నుంచి అనేక మంది రంగంలో దిగి.. ఈ సినిమా కోసం వర్క్ చేశారు. మరి జూన్ 27వ తేదీన కల్కి 2898 ఏడీ సినిమా.. ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో వేచి చూడాలి.

# రైటర్‌తో రిలేషన్‌షిప్‌లో శ్రద్ధాకపూర్

తెలుగులో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న బాలీవుడ్ భామల్లో ఒకరు శ్రద్ధాకపూర్ సాహెూ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన ఈ భామ నెట్టింట ఏదో ఒక అప్‌డేట్‌తో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజాగా శ్రద్ధాకపూర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. శ్రద్ధాకపూర్ రైటర్ రాహుల్ మోడీ తో రిలేషన్‌షిప్‌లో ఉందా..? అంటే తాజా పోస్ట్ ఒకటి అవుననే అంటోంది. ఈ ఇద్దరు పలు పార్టీల్లో కలిసి కనిపించడం, శ్రద్ధాకపూర్ అక్షరంతో ఉన్న లాకెట్‌ను ధరించడంతో ఇప్పటికే రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా రాహుల్ మోడీతో క్లోజప్ యాంగిల్‌లో దిగిన సెల్ఫీని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేసిన శ్రద్ధాకపూర్.. నా మనస్సును హత్తుకో.. కానీ నన్ను నిద్రపోనివ్వు.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది. శ్రద్ధాకపూర్ తాను రాహుల్ మోడీతో రిలేషన్‌షిప్‌లో ఉన్నానని దాదాపు క్లారిటీ ఇచ్చేసిందంటూ తెగ చర్చించుకుంటున్నారు నెటిజన్లు. శ్రద్ధాకపూర్ నటించిన కు రైటర్‌గా పనిచేశాడు రాహుల్ మోడీ. ఈ మూవీ టైంలోనే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని బీటౌన్ సర్కిల్ టాక్. రాహుల్ మోడీ మరో రెండు సినిమాలకు కూడా రైటర్‌గా పనిచేశాడు. శ్రద్ధాకపూర్ నటించిన స్త్రీ 2 ఇండిపెండెన్స్ డే కానుకగా విడుదల కానుంది.



# కెజిఎఫ్ హీరో లండన్ దుకాణం



కెజిఎఫ్ బ్లాక్ బస్టర్ తర్వాత విపరీతమైన గ్యాప్ తీసుకున్న హీరో యష్ ప్రస్తుతం టాక్సిక్ చేస్తున్న సంగతి తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ గ్యాంగ్ స్టార్ డ్రామా షూటింగ్ ముప్పాతిక శాతం లండన్ లో తీయబోతున్నారు.మొత్తం 200 రోజుల షెడ్యూల్స్ లో 150 రోజులు అక్కడే ప్లాన్ చేసినట్టు సమాచారం. యష్ తో పాటు సోదరిగా నటిస్తున్న నయనతార ఇందులో భాగం పంచుకుంటోందని తెలిసింది. గోవా మాదకద్రవ్యాల నేపథ్యంలో చాలా ఇంటెన్స్ డ్రామాగా రూపొందుతున్న టాక్సిక్ లో హీరోయిన్ గా కియారా అద్వానీ చేస్తోంది కానీ యూనిట్ ఇంకా అఫీషియల్ గా ప్రకటించలేదు. ఇంత సుదీర్ఘమైన లండన్ దుకాణం అంటే ఇదేదో ఆషామాషీ వ్యవహారంలా లేదు. ఇన్ సైడ్ టాక్ ప్రకారం ప్రమాదరకమైన డ్రగ్స్ తో వ్యాపారం చేసే ముఠాతో యష్, నయన్ లు సంయుక్తంగా చేసే పోరాటం ఆధారంగా గీతూ మోహన్ దాస్ డిఫరెంట్ ట్రీట్ మెంట్ తో దీన్ని తెరకెక్కిస్తున్నారట. దీని కోసమే యష్ ప్రత్యేకంగా గన్ షూటింగ్ నేర్చుకోవడానికి వర్క్ షాప్ లో పాల్గొన్నాడు. కెజిఎఫ్ ని మించిన యాక్షన్ విజువల్స్ ఇందులో పొందుపరుస్తారట. కమర్షియల్ సినిమా హ్యాండిల్ చేసిన అనుభవం లేని గీతూ చెప్పిన నెరేషన్ విని నిర్ణయం తీసుకోవడానికి యష్ ఏడాదికి పైగా టైం తీసుకున్నాడు. వచ్చే ఏడాది ఏప్రిల్ విడుదలని లక్ష్యంగా పెట్టుకున్న టాక్సిక్ ఎట్టి పరిస్థితుల్లో వాయిదా లేకుండా చూడాలని యూనిట్ ప్రయత్నిస్తోంది కానీ పూర్తయితే తప్ప ప్యాన్ ఇండియా సినిమాలు ఇచ్చిన మాట మీద ఉంటాయో లేదో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. విలన్ ఇతర క్యాస్టింగ్ కి సంబంధించి వివరాలను టీమ్ చాలా గుట్టుగా ఉంచుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613